ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 11.03.2026 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణ రాష్ట్రం అంటే సాంస్కృతిక సంపద, గొప్ప సంప్రదాయాలు, అసాధారణ పురోగతికి నిదర్శనమని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు.

2. తెలంగాణలో కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యానికి అడుగడుగునా అగౌరవం ఎదురవుతోందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు.

3. ఖమ్మం భూదాన్ నిర్వాసితులు 311 మందికి ఈ రోజు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పలువురు మంత్రులతో కలిసి పట్టాలను పంపిణీ చేశారు.

4. మహిళా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.

----------------------------

**గవర్నర్**

తెలంగాణ రాష్ట్రం అంటే సాంస్కృతిక సంపద, గొప్ప సంప్రదాయాలు, అసాధారణ పురోగతికి నిదర్శనమని ఈరోజు కొత్తగా బాధ్యతలు స్వీకరించిన రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. తెలంగాణా ప్రజలకు సేవ చేయడం గర్వంగా, అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన తన సందేశంలో పేర్కొన్నారు. తెలంగాణ ఆశలు, ఆవిష్కరణలు, సహనశక్తికి చిహ్నంగా నిలుస్తుందని, ప్రజల అకుంఠిత దీక్ష, రాష్ట్రంలోని సమృద్ధ వనరులు, వ్యూహాత్మక దృష్టి, సమగ్ర అభివృద్ధికి, స్థిరమైన ప్రగతికి బలమైన ప్రాతిపదికను అందిస్తాయని గవర్నర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణా ప్రభుత్వానికి, కేబినెట్ సభ్యులకు

హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. అందరం కలిసి తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంతో పాటు ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ లక్ష్యాలను గౌరవిస్తూ ముందుకు సాగుదామని గవర్నర్ పిలుపునిచ్చారు. తన విధులను న్యాయబద్ధంగా, నిజాయితీగా, భారత రాజ్యాంగానికి అనుగుణంగా అంకితభావంతో నిర్వహిస్తానని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు.

**జీఎస్**

------------------------------

**కిషన్ రెడ్డి**

తెలంగాణలో కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యానికి అడుగడుగునా అగౌరవం ఎదురవుతోందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి లాంటి పార్టీ ఫిరాయింపుదారులకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ 'క్లీన్ చిట్' ఇవ్వడం తెలంగాణ ప్రజల తీర్పును కాలరాయడమే అని అభివర్ణించారు. ఈ విషయంలో.. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన తీరుసే.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని అన్నారు. ఈ రెండు పార్టీల ఆలోచన శైలి, వ్యవహార శైలిలో ఏమార్పూ లేదని కిషన్ రెడ్డి విమర్శించారు.

**డెస్క్**

----------------------------

**భట్టి విక్రమార్క**

ప్రజల పక్షాన ఉండేదే ప్రజా ప్రభుత్వమని, భూదాన్ బాధితులను ఆదుకునే విధంగా ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని, డిసెంబర్ 9వ తేదీన సోనియా గాంధీ పుట్టిన రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పేదల ఇళ్ళు ప్రారంభోత్సవం చేస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. ఈరోజు ఖమ్మం కలెక్టరేట్ లో 311 మంది భూదాన్ నిర్వాసితులకు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

**బైట్ – భట్టి విక్రమార్క**

ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

**పీటీసీ - ఖమ్మం**

------------------------------------

**మంత్రి వివేక్**

మహిళా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంచిర్యాల జిల్లాలోని ఇందారం గ్రామంలో గ్రామైఖ్య సంఘాల భవనాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ....

**బైట్ - మంత్రి వివేక్ వెంకటస్వామి**

**పీటీసీ – మంచిర్యాల**

-----------------------------

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్**

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అన్ని శాఖల అధికారులు కచ్చితంగా అమలు చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాలలో మున్సిపల్ చైర్మన్లు, వార్డు కౌన్సిలర్లు, గ్రామ సర్పంచులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ...

**బైట్ - మంత్రి అడ్లూరి లక్ష్మణ్**

మరోవైపు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన స్థానిక ప్రజాప్రతినిధుల శిక్షణ కార్యక్రమంలో కూడా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు

**జగిత్యాల - పెద్దపల్లి - పీటీసీ**

---------------------------

**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక**

ప్రజా సమస్యలు క్షేత్ర స్థాయిలో పరిష్కరించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా 99 రోజుల కార్యాచరణను రూపొందించిందని నల్లగొండ జిల్లా దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. కట్టకొమ్మ తండాలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ....

**బైట్..... బాలునాయక్, ఎమ్మెల్యే**

**పీటీసీ - నల్గొండ**

---------------------------------

**బీఆర్ఎస్**

ఇద్దరు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరికి అసెంబ్లీ స్పీకర్ క్లీన్ చిట్ ఇవ్వడం కాంగ్రెస్ మార్క్ రాజకీయాలకు పరాకాష్ట అని బీఆర్ఎస్ కు చెందిన మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. నిత్యం రాజ్యాంగం చేతిలో పట్టుకొని తిరిగే రాహుల్ గాంధీ తెలంగాణలో మాత్రం రాజ్యాంగాన్ని గాలికి వదిలేశారని ఆరోపించారు.

**డెస్క్**

-------------------------------

**స్వీకారం**

ఎయిర్ మార్షల్ రాహుల్ భాసిన్ ఈనెల 9వ తేదీన ఎయిర్ మార్షల్ ప్రవీణ్ కేశవ్ వోహ్రా నుండి దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీ, కమాండెంట్‌గా బాధ్యతలు స్వీకరించినట్లు రక్షణశాఖ అధికారులు తెలియజేశారు. ఎయిర్ మార్షల్ భాసిన్ జూన్ 1990లో భారత వైమానిక దళంలోని ఫైటర్ విభాగంలో చేరారని, వివిధ ఫైటర్ విమానాలపై ఆయనకు 3వేల 500 గంటలకు పైగా విమాన నైపుణ్యం ఉందని వెల్లడించారు.

**పీఎస్**

--------------------------

**పీఐబీ**

ధూమపానం వల్ల కలిగే నష్టాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడానికి మీడియా కృషి చేయాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. 'నో స్మోకింగ్ డే' సందర్భంగా ఈరోజు హైదరాబాద్ కవాడిగూడలోని పత్రికా సమాచార కార్యాలయం(పీఐబీ) ఆధ్వర్యంలో మీడియా వర్క్‌షాప్ కార్యక్రమం జరిగింది. ధూమపానం వల్ల నష్టాలు, నో స్మోకింగ్ డే ప్రాముఖ్యత, ధూమపాన నివారణలో మీడియా పాత్ర వంటి అంశాలపై పీఐబీ-హైదరాబాద్ అదనపు డైరెక్టర్ జనరల్ శృతి

పాటిల్, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మానస్ కృష్ణకాంత్, ప్రపంచ ఆరోగ్య సంస్థ కన్సల్టెంట్ డాక్టర్ శ్రీగణ, జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం ఐఈసీ అధికారి శ్రీ ఎస్, జితేంద్ర, పొగాకు నిర్మూలన స్వచ్ఛంద కార్యకర్త, టొబాకో కంట్రోల్ హీరో అవార్డుగ్రహీత మాచన రఘునందన్ తదితరులు ప్రసంగించారు.

**పీఐబీ**

--------------------------------

**సెమినార్**

డా.బి. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో "స్థిరమైన అభివృద్ధి కోసం వ్యాపార పరివర్తన" అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సును ఈ నెల 13, 14 తేదీలలో నిర్వహించనున్నట్లు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

**పీఎస్**

-----------------------------

**మావోయిస్టులు**

ఛత్తీస్‌గఢ్‌లోని జగదల్‌పూర్‌లో ఈరోజు 108 మంది మావోయిస్టులు లొంగిపోయారు, వారిలో 44 మంది మహిళా మావోయిస్టులు ఉన్నారు. ఈ మావోయిస్టులపై మొత్తం మూడు కోట్ల ఇరవై తొమ్మిది లక్షల రూపాయల రివార్డును ప్రకటించారు. లొంగిపోయిన మావోయిస్టులు అందించిన సమాచారం ఆధారంగా, వివిధ ప్రదేశాలలో ఉగ్రవాదులు దాచిపెట్టిన పలు ఆయుధ డంప్‌లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**ఎస్ఎస్డీ**

---------------------------------

**ప్రకృతి వ్యవసాయం**

ప్రకృతి వ్యవసాయంపై రైతులు శ్రద్ధ చూపాలని, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ హరికృష్ణ సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా హన్మాజీ పేట రైతు వేదికలో అగ్రికల్చర్

టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ ( ఆత్మ) ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు.

**పీటీసీ - రాజన్న సిరిసిల్ల**

-----------------------------------

**ఆయిల్ ఫామ్ సాగు**

ఆయిల్ ఫామ్ సాగుతొ అధిక లాభాలు పొందవచ్చని ఆయిల్ ఫెడ్ ఏడి శివ నాగిరెడ్డి పేర్కొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా పుటాన్ దొడ్డి గ్రామ రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కల్పించారు.

**జోగులాంబ గద్వాల్ – పీటీసీ**

-----------------------------

**తాగునీటి సమస్య**

రానున్న వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈరోజు కలెక్టరేట్ లో పలు శాఖల అదికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

**పీటీసీ - ములుగు**

----------------------------

**వికలాంగుల పోటీలు**

అసిఫాబాద్ లో రెండు రోజుల వికలాంగుల క్రీడా పోటీలు ఈ రోజు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ డెవిడ్ మాట్లాడుతూ.... వికలాంగులు తక్కువగా భావించుకుని కుంగిపోవద్దని సూచించారు.

**ఆసిఫాబాద్ - పిటిసి**

----------------------

**యోగితా**

విద్యతో పాటు వివిధ రకాల నైపుణ్యాలు పెంచుకున్నప్పుడే ఉపాధి మార్గాలు లభిస్తాయని రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా అన్నారు. కరీంనగర్ లోని శాతవాహన యూనివర్సిటీలో జరిగిన "అకాడమిక్ ఎంపవర్మెంట్ ప్రోగ్రాం"లో ఆమె మాట్లాడారు.

**పీటీసీ - కరీంనగర్**

------------------------

**ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక – నిర్మల్**

రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. నిర్మల్ జిల్లా పొట్టపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ అభిలాష అభినవ్ స్థానికులతో కలిసి పరిసరాలు శుభ్రం చేశారు.

**పీటీసీ - నిర్మల్**

--------------------------